ప్రణాళికాయుతంగా దరఖాస్తుల పరిష్కారం •2లో..



సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి..
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 17 నవంబర్ 2023
పేజీలు 8

# వెన్నుదన్నుగా ఉంటా



## కృష్ణాడెల్టా రైతన్నల కష్టాలు నాకు తెలుసు

### ఎంపీ వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పేద, మధ్య తరగతి ప్రజలు శుభకార్యాలు చేసుకునే క్రమంలో వారిపై ఆర్థిక ఇబ్బందులు పడకూడదని కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టానని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. పామర్రు నియోజకవర్గం తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు గ్రామంలో రూ.65 లక్షలతో నిర్మించనున్న కమ్యునిటీ హాల్‌కు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి శంకుస్థాపన చేసారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్టీపీసీ వారి చేయూతతో ఈ కమ్యూనిటీ హాళ్ళను నిర్మించటానికి అవసరమైన నిధులు తీసుకొస్తున్నాను అని వీరితో తనకున్న స్నేహభావాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ లోని తోటి ఎంపీల కంటే అత్యధికమైన సీ ఎస్ఆర్ తీసుకురావడంలో మొదటివరుసలో ఉన్నందుకు గర్వంగా ఉందని ఎంపీ తెలిపారు. 65 లక్షలతో కమ్యూనిటీ హాళ్లు ఈరోజుల్లో సాధ్యం కాని పని, అయినా ప్రజల ఇబ్బందులను గుర్తించి, పేద మధ్యతరగతి వారు తమ ఇళ్లలో జరిగే శుభకార్యాలు చేసుకునేందుకు అప్పులపాలు కాకుండా ఈ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నాము అని ఈ పని చేయడం వలన కలిగే సంతృప్తి మాటలలో తెలుపలేము అని పేర్కొన్నారు. ఇప్పటికి ఎన్‌టిపిసి సంస్థ ద్వారా రూ.4కోట్లు మిగతా 2లో

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫారంలు

## అన్నింటిని పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 క్లెయిములను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజాబాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర సచివాలయం ఐదవ బ్లాక్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలెక్టర్లతో మిగతా 2లో...



కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా..

## మౌలిక వసతులు

అవసరమైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సహాయం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ యం.టీ.కృష్ణబాబు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ యం.టి. కృష్ణబాబు తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణంలో ఎస్ యంసి డాక్టర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న క్యాంటీన్ భవన నిర్మాణానికి గురువారం వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ యం.టి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఛీఫ్ సెక్రటరీ యం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తిర్చీదిద్దడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందించి ఉచితంగా మందులను సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 5వేలకు పైగా ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించడం జరిగిందన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఆధునాతన వైద్య సహాయం అందించడం జరుగుతుందన్నారు. విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, సిద్దార్థ వైద్య కళాశాలకు చెందిన వైద్యులు, సిబ్బందికి విధులు నిర్వహించే సమయంలో అవసరమైన భోజనం, అల్పాహారం సేకరించుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వైద్యులు డాక్టర్స్ ట్రస్ట్ అసోసియేషను ఏర్పడి క్యాంటీన్ నిర్మించుకోవాలని 2

(మొదటిపేజీ తరువాయి)



## వెన్నుదన్నుగా ఉంటా

సిఎస్ఆర్ ఫండ్స్ తీసుకొనిరావడం జరిగిందని, ఈ నిధులతో అవనిగడ్డలో 4, పెడన గుడివాడ, పామర్రు నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నా మన్నారు.

### బ్యాంకు లోన్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో బ్యాంకు లోన్ మేళాలు విరివిగా ఏర్పాటు చేస్తున్నామని ఈ లోన్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ బాల శౌరి సూచించారు. బ్యాంకుల నుంచి రుణం పొందడం పౌరుడిగా ప్రతి ఒక్కరి హక్కు అని ఎంపీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద రాయితీతో బ్యాంకులు రుణాలు ఇస్తుందని ఎంపీ గుర్తు చేశారు. కౌలు రైతులు బ్యాంకు రుణంపొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయి అని ఇకపై బ్యాంకు నుండి ఋణం పొందడంలో ఎటువంటి సమస్యలు వచ్చినా మీ పార్లమెంట్ సభ్యుడిగా నేను వున్నాను. నన్ను సంప్రదిస్తే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆసక్తి కలిగిన మహిళలు ముందుకు రావాలి అని ఇదొక ఉపాధి మార్గాన్ని ఎంచుకుంటే ఎంపీ గా వారికీ అండగా నిలుస్తానని భరోసా కల్పించారు.

### ప్రణాళికాయుతంగా

## దరఖాస్తుల పరిష్కారం



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024లో భాగంగా జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఫామ్-6, 7, 8లను ప్రణాళికాయుతంగా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముకేష్ కుమార్ మీనా.. వెలగపూడి సచివాలయం నుంచి ఎస్ఎస్ఆర్-2024పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎలక్టోరల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు.. జిల్లాకు సంబంధించిన ఎస్ఎస్ఆర్ కార్యకలాపాల ప్రగతిని సీఈవోకు వివరించారు. నవంబర్ 15 నాటికి చూస్తే 23,474 ఫామ్-6లు, 28,394 ఫామ్-7లు, 40,604 ఫామ్-8లు అందుబాటులో ఉన్నాయని.. వీటిని మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 2, 3 తేదీలను ప్రత్యేక ప్రచార రోజులుగా గుర్తించి 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ కొత్తగా ఓటు పొందేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఇందుకు ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని.. ఈ ఏడాది సెప్టెంబర్ 23 నుంచి చూస్తే ఇప్పటివరకు జిల్లాస్థాయిలో 11 సమావేశాలు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మొత్తం 77 సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 26 నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించి, ఆపై జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రదర్శనకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, ఈఆర్‌వోలు, ఎన్నికల సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా..

# మౌలిక వసతులు



(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించుకున్నారన్నారు. ప్రభుత్వం వైద్యులకు అందిస్తున్న ప్రోత్సహక నగదు దాదాపు 80 లక్షల రూపాయలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణంలో డాక్టర్ ట్రస్ట్ క్యాంటీన్ నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ముందుకురావడంతో అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. క్యాంటీన్ నిర్మాణం పూర్తి అయితే వైద్యులు, వైద్యేతర సిబ్బంది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా తిర్చి దిద్దుతున్నామన్నారు. ఇటీవల 15 పడకలతో ఎమర్జెన్సీ మెడికల్ డిపార్టమెంట్ (ఇయండి) విభాగాన్ని ప్రారంభించామన్నారు. రోగులకు అవసరమైన శస్త్ర చికిత్సలు అందించేందుకు ఆధునాతన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు నూతన భవనాలను నిర్మించడం జరిగిందని మరో 5 సెంటర్లకు భవన నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 520 వైద్య శిభిరాలను నిర్వహించి 3లక్షల 7 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సహాయం అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సిద్దార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ట్రస్ట్ ద్వారా క్యాంటీన్ నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. డి ఎస్ వి ఎల్ నరసింహం, సిద్దార్థ మెడికల్ కళాశాల రిటైడ్ ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎస్ విఠల్ రావు, ప్రిన్సిపల్ కె. సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డి. వెంకటేష్, డాక్టర్ ట్రస్ట్ అధ్యక్షలు డా. కె. అప్పారావు, ఉప అధ్యక్షులు డా. బి నెహ్రు, కోశాధికారి డా. ఎస్. వినయ్ కుమార్, సిద్దార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిల ప్రధాన వైద్యులు, డా. శ్రీనివాస్, అప్పారావు, డా. జగన్‌మోహన్‌రావు, డా. శ్యామ్‌కుమార్, డా. ఆర్‌సిహెచ్ మోహన్, డా. ఇందిరా, డా. హిమబిందు, డా. ఎ. వెంకటేశ్వరావు, డా. సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఫారంలు

# అన్నింటిని పరిష్కరించాలి



(మొదటిపేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా ఎన్నికలకు సంబంధించిన ఫారం 6,7,8 క్లెయిముల పరిష్కారం, ఓటర్లు జనాభా నిష్పత్తి, స్త్రీ పుంలింగ నిష్పత్తి, ఎపిక్ కార్డుల జనరేషన్, రాజకీయ పార్టీల సమావేశాలు, వార్తా పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై చర్యలు తదితర ఎన్నికల అంశాల పైన సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఈనెల 23వ తేదీన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం పై సమావేశం నిర్వహిస్తుందని ఆలోగా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఫారం లు అన్నింటిని పరిష్కరించాలన్నారు. భారత ఎన్నికల సంఘం బృందాలు రాష్ట్రంలో వచ్చే డిసెంబర్ నెల 15 నుండి 20 తేదీలలో పర్యటిస్తారన్నారు. 18 సంవత్సరాల వయసు కలిగిన యువతను ఓటరుగా చేర్పించేందుకు క్రమం తప్పకుండా శిబిరాలు నిర్వహించి చెప్పుకోదగ్గ పురోగతి సాధించాలన్నారు. వార్తాపత్రికల్లో వచ్చే ఎన్నికల ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే గంపగుత్త ఫిర్యాదు దరఖాస్తుల పైన సీఈఓ కార్యాలయం నుండి ఇదివరకే జారీ చేసిన సూచనలను అనుసరించి విచారించాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు కోసం, తొలగింపుల కోసం పెద్ద ఎత్తున వచ్చే దరఖాస్తులను రోజువారి పర్యవేక్షించాలన్నారు. ప్రతి మూడో వారం ఎపిక్ కార్డులు జనరేట్ చేసి తక్షణమే ఓటర్లకు పంపాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎటువంటి డూప్లికేటు, మృతిచెందిన, వలసపోయిన ఓటర్లు లేరని సంబంధిత బూతు స్థాయి అధికారులు, ఓటరు నమోదు అధికారులు( ఈఆర్వోలు) ధ్రువీకరణపత్రం ఇవ్వాలని, తద్వారా భవిష్యత్తులో ఏమైనా లోటుపాట్లు గుర్తిస్తే అందుకు వారే బాధ్యులు అవుతారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో ఫారం-6 క్లేయిములు 6781 పెండింగ్లో ఉన్నాయని, ఫారం-7లో 7757 క్లేయిములు పెండింగ్లో ఉన్నాయని, ఫారం-8లో 11,106 క్లేయిములు పెండింగ్లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను కొత్త ఓటర్లుగా చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమంపై నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్లుగా నమోదయ్యే విధంగ వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులను ఇందులో భాగస్వాములుగా చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి వార్తాపత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి రిజాయిన్డర్లు సిద్ధం చేసి పంపాలన్నారు. 2021,2022, 2023 సంవత్సరాల ఓటర్ల జాబితా ప్రొఫైల్ పైన లోతుగా అధ్యయనం, విశ్లేషణ చేసి పోలింగ్ కేంద్రాల వారిగా పెరిగిన ఓటర్లు అందుకు గల కారణాలతో నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ పెద్ది రోజా, ఈఆర్వోలు అయిన డీఎస్ఓ పార్వతి, ముడా వీసీ రాజ్యలక్ష్మి, ఆర్డీవో ఎం వాణి, కలెక్టరేట్ సమన్వయ తహసిల్దార్ సురేష్, సాంకేతిక సహాయకురాలు సుధా పాల్గొన్నారు.

# విజయవంతంగా 500 రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్



**జగ్గయ్యపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ :** విజయవంతంగా 500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్న క్యాంటీన్లో శ్రీరామ్ చిన్నబాబు కేక్ కట్ చేసి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాం ధనుంజయ మాట్లాడుతూ పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ 500 రోజులు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌లో అన్న దాన మహా యజ్ఞం అని అన్నారు. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ కి నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతో మంది నిరు పేదలకు కడుపునిండా భోజనం చేశారు. గురువారం వత్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామానికి రాయుడి రమేష్ పేరున, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చిన్న బాబు, మైనేని రాధాకృష్ణ, కామినేని కిషోర్, అలసకాని నవీన్, గింజుపల్లి వీరబాబు, పొన్నం రామసేషయ్య, బొబ్బిళ్ళపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుంకర వెంకటేశ్వరా చారి,కొర్రకూటి రాఘవ, గింజుపల్లి శ్రీనివాసరావు, గురజాల శరత్, గింజుపల్లి సత్యం, మద్దుకూరి వెంకటేశ్వరరావు, కొల్ల నాగేశ్వరరావు, కామినేని భాస్కరరావు, కాకాని కోటేశ్వరరావు, కాకాని రాము, దగ్గుపాటి లక్ష్మణ్, గుమ్మ వెంకటేష్, దేవులపల్లి వీరాస్వామి,ఈమని నాగేశ్వరరావు (చిట్టి), నరెడ్ల జయ రెడ్డి,షేక్ షరీఫ్,షేక్ అక్బర్, సర్వేపల్లి శ్రీనివాస్,సూరా సతీష్,షేక్ నాగుల్ మీరా,షేక్ రహీమ్,కుంభ కోటి,వేట వెంకయ్య, ఎస్.ఎల్టి.స్టాప్ పాల్గొన్నారు.



## సూర్యదేవర సుబ్బారావుకు నివాళులు



**నందిగామ, నవంబర్ 16, మేజర్ న్యూస్:** పట్టణంలోని 10వ వార్డులో కెవిఆర్ కాలేజ్ విశ్రాంత అధ్యాపకులు సూర్యదేవర సుబ్బారావు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందడంతో గురువారం ఆయన భౌతికకాయాన్ని సంద ర్శించి, నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు, శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను, సీనియర్ అద్దపకులు ఉప్పుటూరు వాసుదేవరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ ఉద్యమంలో ప్రముఖులకు నివాళ్ళు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా 3 వ రోజు అయిన గురువారం గ్రంధాలయ ఉద్యమంలో పాల్గోన్న ప్రముఖులు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి ఎం.ఇ.ఓ శివశంకర రావు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు.గ్రేడ్ 1 గ్రంధాలయ అధికారి జె ప్రభుదాసు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో గ్రంధాలయ ఉద్యమంలో పాల్గోన్న ప్రముఖులను స్మరించుకుంటూ సభ నిర్వహించారు. ఎస్.వి.ఎల్., ఎ.వి.ఆర్ కళాశాల విద్యార్ధులకు వ్యకృత్వ పోటీలు, సామాజిక సేవలు గ్రంధాలయ అంశంపై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రి కళాశాల అర్ధశాస్త్ర అధ్యాపకురాలు ఎ వీరకుమారి, కె చంద్రశేఖర్, జి అమల, ఎ.వి.ఆర్ కళాశాల అధ్యాపకులు సురేష్ లతో పాటు పలువురు ప్రముఖులు, గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు, పలు పాఠశాల విద్యార్ధులు పాల్గోన్నారు.

## మైలవరంలో పత్తి కొనుగోళ్లకు శ్రీకారం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ నెల 20న సోమవారం నుంచి మైలవరం మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ళు చేపట్టనున్నట్లు మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రైతులకు గరిష్టంగా ఒక క్వింటాకు రూ.7,020లు చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఆర్.బి.కెలో రిజిస్ట్రేషన్ చేసుకుని రావాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తిని విక్రయించాలని సూచించారు.

## యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీలు లెక్కింపు



**జగ్గయ్యపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ :** మండలంలోని వేదాద్రి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో గురువారం ఇబ్రహీంపట్నం గుంటుపల్లి, వసంత వేణుగోపాల స్వామి వారి దేవస్థానం, కార్యనిర్వహణాధికారి పి. వి కె సీతారావమ్మ పర్యవేక్షణలో, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సి. జయ ప్రకాష్ బాబు సమక్షములో హుండీలు తెరిచి లెక్కించగా 3 నెలల 12 రోజులకు గాను లెకించగా రు.15,12,031లు ఆదాయము వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి సి జయప్రకాష్ బాబు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమునకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తరుపున కెసిపి సంస్థ నుండి రామ్ ప్రసాద్, లెక్కింపులో దేవస్థాన సిబ్బంది, ఇతర సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరా దత్తు ఆర్థిక సహకారము షుమారు రు.10 లక్షల వ్యయముతో దేవస్థాన ఎన్.సి. సత్రములోని గదులు బాగుచేయుట (రెనోవేషన్) పూర్తి అయినది. కనుక సదరు సత్రము రూములు సోమవారం నుండి భక్తులకు అందుబాటులో ఉండును. కావున భక్తులు వినియోగించుకోవలసినదిగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి సి. జయ ప్రకాష్ బాబు తెలియజేసారు.

## శతాధిక వృద్ధురాలు, మాజీ సర్పంచి లక్ష్మమ్మ మృతి



జి కొండూరు మేజర్ న్యూస్ : మండలంలోని సున్నంపాడు గ్రామ మాజీ సర్పంచి, శతాధిక వృద్ధురాలు దేశం లక్ష్మమ్మ (101) బుధవారం రాత్రి మృతిచెందారు. ఆమె గత కొంతకాలంగా వయోభారం కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ప్రస్తుత సున్నంపాడు సర్పంచి దేశం వెంకట సుధాకరరెడ్డికి నాయనమ్మ. ఆమె మృతితో సున్నంపాడులో విషాదఛాయలు అలుముకున్నాయి. నేటి ఉదయం అనగా గురువారం ఉదయం 11 గంటలకు సున్నంపాడులో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వైసీపీ నాయకులు, సర్పంచి సుధాకరరెడ్డి తెలిపారు గురువారం అంత్యక్రియల్లో పలువురు వైసిపి నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా ప్రారంభమైన చెకుముకి సైన్స్ సంబరాలు



**గన్నవరం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి, అదేవిధంగా ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడానికి ఈ చెకుముకి సైన్స్ సంబరాలు దోహదపడతాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ కార్యదర్శి షేక్ ఇమామ్ తెలియజేశారు. గురువారం గన్నవరం, ఉంగుటూరు మండలాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో నిర్వహించినట్లు తెలియజేశారు. గన్నవరం మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల,బాలుర ఉన్నత పాఠశాల, దావాజీ గూడెం గొల్లనపల్లి ముస్తాబాద, కేసరపల్లిలోని ఉన్నత పాఠశాలలు, స్రవంతి హై స్కూల్, ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ లలో నిర్వహించడం జరిగింది. ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరు, ఆత్కూరు, తేలప్రోలు, పెద అవుటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, శ్రీ సాయి శ్రీనివాస హై స్కూల్, బెస్ట్ పబ్లిక్ స్కూల్, జయరాం హై స్కూల్ లలోను నిర్వహించడం జరిగింది. రెండు మండలాల్లో దాదాపు 1500 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం కావడానికి సహకరించినటువంటి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసినారు. మండల స్థాయి సైన్స్ సంబరాలు డిసెంబర్ నెల 8 వ తేదీన గన్నవరం స్రవంతి హై స్కూల్‌లో నిర్వహించడం జరుగుతుంది.

## వైయస్సార్ టీచర్ ఫెడరేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నియామకం








**పెడన, మేజర్ న్యూస్ :** వైయస్సార్ టీచర్ ఫెడరేషన్ పెడన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నియామకం జరిగిందని వైయస్ ఆర్ టీచర్స్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఎం. వి.మహంకాళి రావు అన్నారు. ఈ మేరకు వారు ఇరువురికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వి.వి చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి తోట సాంబశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శివశంకర్, అధ్యక్షతన సమావేశం జరిగిందన్నారు. అనంతరం మహంకాళి రావు మాట్లాడుతూ మండల వైఎస్ ఆర్ టీచర్ ఫెడరేషన్ అధ్యక్షునిగా కే.హనుమంతరావు (ఎం.పి. యు. పి.స్కూల్ (ప్రధానోపాధ్యాయులు) ప్రధాన కార్యదర్శిగా కే. హనుమంతరావు (ఎం. పి. పి.ఎస్. పుల్లపాడు) లను నియమించడం జరిగిందన్నారు. అనంతరం వీరు ఇరువురు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దారని పేదవారికి ఆంగ్ల విద్యను అందించడం కోసం బైలింగ్వల్ పుస్తకాలను ముద్రించటం గొప్ప విషయమని తెలిపారు. అనంతరం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంజీఎన్ఆర్జీఎస్ పనులనుపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



**వత్సవాయి నవంబర్ 16 మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2022-2023 ఆర్థిక సంవత్సరం నందు జరిగిన పనులకు సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలుసు రమాదేవి, జడ్పిటిసి యేశపోగు దేవమణి, సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఏఓ రాజు, ప్రొసీడింగ్ ఆఫిసర్ ద్వామా పీడీ సునీతా, మరియు డివిఓ విజయలక్ష్మి, క్లస్టర్ ఏపిడి మణి కుమార్, అంబుడ్స్ పర్సన్ ఇమ్మానియేలు రాజు ఈ ప్రజావేదిక కార్యక్రమానికి హాజరు అయ్యారు.



### సుపరిపాలన సాగాలంటే..

## మళ్ళీ జగనన్న గెలిపించుకావాలి

**నందివాడ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఇలపర్రు పంచాయతీ లక్ష్మి నరసింహపురం గ్రామంలో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు, నందివాడ మండల యంపిపి ఆదాం, మండల సచివాలయాల కన్వీనర్ వైసిపి సీనియర్ నాయకులు దేశి రెడ్డి రామ్మోహన్ రెడ్డి,ఎంపీటీసీ బొద్దపల్లి రంగమ్మ సర్పంచ్ నత్తా మరియమ్మ, మండలంలో గల వివిధ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు మండల అధికారులు, నందివాడ ఎంపిడిఓ నాగేశ్వరరావు ఇల పర్రు పంచాయతీ సెక్రటరీ, వినోద్ కుమార్ సచివాలయం సిబ్బంది, పంచా యతీ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,గృహ సారథులు, వాలంటీర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి ఆదాం మాట్లాడుతూ ఇల పర్రు సచివాలయంలో ప్రత్యక్ష,పరోక్ష నగదు బదిలీల ద్వారా 6147 లబ్ది దారులకు రూ.14 కోట్ల 34 లక్షల ప్రయోజనం చేకూరింది అని, అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా మరొక 9 కోట్లు మొత్తం కలిపి సుమారు 23 కోట్ల 34 లక్షల రూపాయల లబ్ది చేకూరిందని పెయ్యల ఆదాం తెలియజేశారు.

### వివాహ నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మండలం చంద్రగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గాళ్ళ సాంబశివరావు కుమార్తె గాయత్రి, గోపాలకృష్ణల వివాహ నిశ్చితార్థం గురువారం బొర్రగూడెంలో జరిగింది. గురువారం బొర్రగూడెం గ్రామానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ వారోత్సవాలలో క్విజ్ పోటీలు



**నందిగామ నవంబర్ 16 మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా గ్రంథాల సంస్థ శాఖ స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఇంపార్టెన్స్ ఆఫ్ లైబ్రరీ ఇన్ స్టూడెంట్ లైఫ్ గురించి వ్యాస రచన పోటీ నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాల అధికారి షేక్ మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

### విజయ మిల్క్ డైరీ చైర్మన్‌కు సన్మానం



**నందిగామ, నవంబర్ 16, మేజర్ న్యూస్:** మండలంలోని కంచల గ్రామంలో విజయ డైరీ మిల్క్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ని, డైరెక్టర్ నెలకొదిటి నాగేశ్వరరావుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్,కంచల గ్రామతెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, మాదల సురేష్,చనమల వెంకటరావు, రామిరెడ్డి బ్రహ్మం, మొలకలపల్లి కోటేశ్వరరావు, తాడాపనేని పెద్ద శితరామయ్య, పెరణ వీర కొండ,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందర్లపాడు నూతన ఎంపీపీ గూడేటి నాగమల్లేశ్వరి





### మండల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి

### ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్

**చందర్లపాడు మేజర్ న్యూస్ :** చందర్లపాడు మండల పరిషత్ అధ్యక్షురాలుగా గూడేటి నాగమల్లేశ్వరి ప్రమాణస్వీకారం గురువారం తునికి పాటి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మొండితో అరుణకుమార్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మండలంలో భారీ మెజారిటీ వచ్చే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం చందర్లపాడు ఎంపీపీగా మొదటి సారి తుర్లపాడు గ్రామ ఎంపీటీసీ వేల్పుల ఏసమ్మ కి ఎంపీపీగా 2 సం''రాలు, అనంతరం కొత్తపాలెం ఎంపీటీసీ గూడేటి నాగమల్లేశ్వరి ని ఎంపీపీగా అవకాశం కల్పించాం అదేవిధంగా పార్టీ కోసం కష్టపడి పార్టీకి నమ్మకంగా ఉన్న వారికి ఏదో ఒక రోజున ఇలాంటి మంచి అవకాశాలు వస్తాయని తెలియజేశారు. ఈ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోకజగన్ మోహన్ రావు మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వంలో ఉన్నత అవకాశాలు కల్పిస్తూ.. మహిళలకు పెద్దపీట వేస్తూ.. మహిళా పక్షపాతిగా నిలిచారని అన్నారు. జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ మంచి చేశాం.. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాం.. మన హయాంలో జరిగిన సంక్షేమాన్ని, మంచిని ప్రజలకు వివరించాలి.. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలి.. సర్వేలన్నీ జగనన్న విజయాన్నే సూచిస్తున్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ గుడేటి శ్రీనివాసరావు ఈ అవకాశాన్ని నాకుకల్పించిన ఎమ్మెల్సీ మొండితోకఅరుణ్ కుమార్‌కి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావుకి నా జీవితాంతం రుణపడి ఉంటానని అదేవిధంగా ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ కోసం కష్టపడతానని పార్టీలోనమ్మకంగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### పేదల బ్రతుకులు మారాలి అంటే మళ్ళీ జగనన్నే రావాలి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** చెర్వుమాధవరం సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న పల్లెకు పోదాం, వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి.కొండూరు మండల ఎంపిపి వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా గ్రామానికి చేకూర్చిన లబ్ది వివరాల బోర్డును విడు దల చెయ్యడం జరిగింది. మునగపాడు గ్రామములోని వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఏగురవెయ్యడం జరిగింది. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ పేదల బ్రతుకులు మారాలి అంటే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని, ఒక్క రూపాయి అవినీతి లేకుండా పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే చేరవేస్తున్నారని, పేద ప్రజలకు మంచి చెయ్యాలని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అను నిత్యం పరితపిస్తుంటారాని, ఇచ్చిన ప్రతి హామీని తుచా తప్పకుండ అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునగపాడు గ్రామ సర్పంచ్ పగడాల వెంకటేశ్వర రావు,జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు లీలా శ్రీనివాస్,మునగపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి,చెర్వుమాదవరం గ్రామ పార్టీ అధ్యక్షులు యలమంద,వైసీపీ నాయకులు గరికపాటి భావన్, గరకపాటి జైపాల్,శ్రీనివాస్, రోశయ్య,మండల శేషయ్య, ఈవో పి ఆర్ డి భారతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### దిశా యాప్ ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వంతెన సెంటర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ దగ్గర పోలీస్ సిబ్బంది దిశా యాప్ డౌన్‌లోడ్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం పోలీసులు, సచివాలయ పోలీసు సిబ్బంది ప్రధాన రహదారిపై వెలుతున్న మహిళలకు వారి వారి చరవాణిలో దిశా యాప్ డౌన్‌లోడ్ చేసి ఈ యాప్ వల్ల జరిగే ఉపయోగాలను వివరించి చెప్పడంతో మహిళలతో పాటు పురుషులు కూడా దిశా యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల మహిళలకు భద్రతతో పాటు ఆ ప్రాంతంలో ఏమైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఈ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించే అవకాశం ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరూ దిశా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవలసిన అవసరం ఉందని పోలీసులు తెలుపుతున్నారు.

### పామర్రు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులుగా కోట వీరబాబు



**నందిగామ, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెండు పర్యాయాలు ప్రధాన కార్యదర్శిగా పని చేసిన కోట వీరబాబు ను రాష్ట్ర పార్టీ పరిశీలకుడుగా పామర్రు నియోజక వర్గమునకు రాష్ట్ర తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు నియమించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు పామర్రు నియోజకవర్గానికి రాష్ట్ర పార్టీ పరిశీలకునిగా కోట వీరబాబు పనిచేయనున్నారు. వీరబాబు ఒక ప్రకటనలో తన నియామకమునకు ఆమోదించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన నియామకమునకు సహకరించిన నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల సౌమ్య,, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాం, సీనియర్ తెలుగుదేశం నాయకులు కేశినేని చిన్ని లకు వీరబాబు ధన్యవాదములు తెలిపారు.

### విజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలే కీలకం



**గన్నవరం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** మనిషికి విజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలే కీలకమని ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయం లో 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం గ్రంథాలయాల ఆవశ్యకత గురించి అవగాహన సదస్సు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గన్నే వెంకట్రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు ఎనలేని సేవలు అందించాయని చెప్పారు. గ్రంథాలయాల్లోని విలువైన సంపద ఉంటుందన్నారు. ఆనాడు గ్రంథాలయాలకే వార, మాస పత్రికలు వచ్చేవని వాటిని చదివేందుకు ఎగబడేవారని వివరించారు. నేడు అందరికీ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిటీ సభ్యులు చిమట రామారావు, జాస్తి తాతారావు, గ్రంథాలయం ఇన్చార్జి డి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ వాహనాలపై ప్రధాని ఫోటోను అమర్చాలి

## భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటోను అమర్చాలని భారతీయ జనతా యువమోర్చా నాయకులు అన్నారు. ప్రతి సంవత్సరం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 60 శాతం కంటే ఎక్కువ మంది పేదలకు రూ.6000 కోట్ల వ్యయంతో 17 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను రేషన్ అందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తున్న 9260 రేషన్ వాహనాలకు అందించే సబ్సిడీలో 60 శాతం కేంద్రం మంజూరు చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు అందజేస్తున్న రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేకపోవడాన్ని భారతీయ జనతా పార్టీ యువమోర్చా తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, అక్రమాలపై ఎలాంటి పోరాటానికైనా మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా బిజెపి కృష్ణాజిల్లా అధ్యక్షులు నాగలింగం అయోధ్య రామచంద్రరావు(రాము), భారతీయ జనతా యువమోర్చా బిజెపి



కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రామాంజనేయులు, మచిలీపట్నం అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ రావు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి వెంకటరమణ జిల్లా సెక్రెటరీ వీరమల్లు అభినందన, కృష్ణాజిల్లా యువ మోర్చా కోశాధికారి ప్రసన్న కుమార్, యువమోర్చా కృష్ణాజిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పుప్పాల హరి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరణ

**నందిగామ, నవంబర్ 16, మేజర్ న్యూస్:** విజయవాడలో 18 వ తేదీన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐ. టీ విభాగం తలపెట్టిన "జగనన్న ప్రగతి పథం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడం కోసం వైయస్ఆర్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గత పాలనలో జరగని, ప్రస్తుత పాలనలో జరిగిన రాష్ట్ర ప్రగతి వివరించడమే లక్ష్యంగా నవంబర్ 18 వ తారీఖున సాయంత్రం 4 గంటలకు విజయవాడ లో తలపెట్టిన "జగనన్న ప్రగతిపథం" ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్న ప్రగతి పథం' పోస్టర్ విడుదల



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మన జగనన్న ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి తీసుకురావడం కోసం వైయస్ఆర్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గత పాలనలో జరగని, ప్రస్తుత పాలనలో జరిగిన రాష్ట్ర ప్రగతి వివరించడమే లక్ష్యంగా నవంబర్ 18 వ తారీఖున సాయంత్రం 4 గంటలకు విజయవాడ లో తలపెట్టిన "జగనన్న ప్రగతిపథం" ర్యాలీ పోస్టర్ ను ఐతవరం లో మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ కో ఆర్డినేటర్ వేములకొండ తిరుపతి రావు విడుదల చేయించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయవల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# మనుషుల అక్రమ రవాణా నిరోధించడం అందరి బాధ్యత




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మనుషుల అక్రమ రవాణాను నిరోదించడం మన అందరి భాద్యత అని వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ హైదరాబాద్ ఆద్వర్యంలో మనుషుల అక్రమ రవాణాపైనా ప్రభుత్వ డిగ్రి కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజ్వల కో ఆర్డినేటర్ సురేష్ కుమార్ ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు పాల్గోని మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయి, మహిళలు గురౌతున్నారని, ప్రతి ఒక్కరూ అక్రమ రవాణాపై అవగాహన కల్గి ఉండాలని ముఖ్యంగా ఉద్యోగం సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారని ప్రతి విద్యార్థి జాగృతి సంఘాలు తమ పరిధిలో ఉన్న వారికి అవగాహన కల్పించి రక్షించాలన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామ్ కృష్ణ మాట్లాడుతూ అక్రమ రవాణాకు, లైగింక వ్యాపారానికి వ్యతిరేకంగా ఈ స్వచ్ఛంద సంస్థ 28 సంవత్సరాలుగా పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ఆద్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీస్, న్యాయశాఖల సమన్వయంతో ఇప్పటి వరకు 28,200 మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి వారికి పునారావాసం కల్పించడం జరిగిందన్నారు. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలని విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా అందరూ అప్రమత్తంగా ఉంటారన్నారు. అక్రమ రవాణాకు గురైన పిల్లలను శ్రమ దోపిడి, అవయవాల దోపిడి, లైంగిక దోపిడికి అమ్ముతున్నారని, నేటి యువత మొబైల్ ఇంటర్ నెట్ ద్వారా సైబర్ ట్రాపింగ్‌కు గురౌతున్నారన్నారు. అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ కానీ, కాల్స్ గానీ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని మోసానికి గురైన సందర్భంలో 1930 అనే టోన్ ఫ్రీ నెంబరును సంప్రదించాలన్నారు. విద్యార్థి జాగృతి సంఘాలు తమ పరిధిలోని మహిళలకు, పిల్లలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు చెప్పాలని లైగింక వ్యాపారానికి పేద, మధ్యతరగతి మారుమూల గ్రామాల యువతలను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశతో మభ్య పెట్టి తీసుకువెళ్ళి వ్యభిచార గృహాలకు అమ్ముతున్నారని, వారు అక్కడ దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ చనిపోతున్నారన్నారు. ఈ అవగాహనలో పాఠశాల విద్యార్థులకు లఘు చిత్రాల ద్వారా అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కో ఆర్టినేటర్ శివ, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.




## మాదక ద్రవ్యాలతో యువత పెడదోవ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఠాగూర్ స్మారక గ్రంధాలయం గవర్నర్ పేట, విజయవాడలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా కృష్ణాజిల్లా గుడివాడ ఎక్సైజ్ సీఐ నాగావాణి పాల్గొని మాదక ద్రవ్యాల మీద అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వాటి వల్ల నష్టాలు మొదలగు వాటి విషయాలు మీద అవగాహన కల్పించారు. సిగరెట్టు గంజాయి ఇవి పొడి రూపంలో ఉన్నాయి అని, లిక్విడ్ రూపంలో ఇంజక్షన్స్ ద్వారా వస్తుంది అని పేర్కొన్నారు. కావున యువత వీటికి బానిస కాకుండా, అలవాటు పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని, తల్లిదండ్రులు వారి పిల్లలు ఇటువంటి వాటికి అలవాటు కాకుండా పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి అని పేర్కొన్నారు. ఇంకనూ మాదక ద్రవ్యాల వలన యువత ఎలాంటి పెడదోవ పడుతున్నారు, వాటి వినియోగం వల్ల ఆరోగ్యంలో ఎలాంటి పరిస్థితులు ఉంటాయి తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు.

## జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ది

### మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 2వ డివిజన్‌లో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం లబ్ధి చేకూరింది మనసాక్షిగా రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలి అని సీఎం జగన్‌ని మళ్లీ సీఎం చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు జోనల్ ఇంఛార్జి పేర్ని క్రిష్ణమూర్తి (కిట్టు),డిప్యూటీ మేయర్ శీలం భారతి, రెండో డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ్ శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ఉమ్మడి పోరుకి సిద్ధమైన టీడీపీ జనసేన



**నందివాడ మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారిని గురువారం తెలుగుదేశం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేలా మండల నాయకత్వం గ్రామ నాయకత్వం కలిసి పనిచేయాలని రావి పిలుపునిచ్చారు. రేపటి నుండి స్థానిక సమస్యలపై ఈ రెండు పార్టీలు ఉమ్మడి పోరు నిర్వహించినట్టు టిడిపి జనసేన పార్టీల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాయన పుష్పవతి,వడ్లమన్నాడు గ్రామ పార్టీ అధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు,గుడ్లవల్లేరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్,మండల జనసేన కార్యదర్శి తూము వెంకటరత్నం,క్లస్టర్ ఇంచార్జ్ కొడాలి రామరాజు,బూత్ ఇన్చార్జులు కొనతం పెద్దిరాజులు,కాగిత రాంబాబు, తోట వీరన్న, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జనసేన, తెలుగుదేశం నియోజవర్గ ఆత్మీయ కలయిక

### కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకులు దిశ నిర్దేశం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం గురువారం మచిలీపట్నం ఆర్.కె.ప్యారడైస్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ గతంలో వేరువేరుగా పోటీ చేయటం వల్లే అధికారం కోల్పోయామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని మళ్లీ మన రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే జనసేన, తెలుగుదేశం పార్టీ కలిసి పోటీ చేసి అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు. బందరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో పొలాలకు నీరు లేకుండా ఎండిపోవడం జరుగుతుందని ప్రస్తుతం నాయకులకు ఎంత మొరపెట్టుకున్నా రైతుల పై జాలి చూపడం లేదన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన సెంటు భూమి ఇళ్ళ పట్టాలు నామం మాత్రమేనని అన్నారు. అధికార పార్టీ ప్రజలను వివిధ ప్రలోభాలు గురిచేసి అధికార నిలుపుకోవాలి అని చూస్తున్నారు అని అన్నారు. జనసేన, తెలుగుదేశం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మచిలీపట్నం నియోజవర్గం జనసేన తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని కొల్లు కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లంకిశెట్టి బాలాజీ, గడ్డం రాజు, గళ్ళ తిమోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు బుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, వంకా వెంకటేశ్వరరావు, గోపు. సత్యనారాయణ, పి వి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన అసంఘటిత రంగంలోని కార్మికులకు ఎక్స్-రేషియా చెల్లింపు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 26 ఆగస్టు 2021 నాటికి -ఇశ్రమ్ కార్డు కలిగినటువంటి అసంఘటిత రంగంలోని కార్మికులు 26/08/2011 నుంచి 31/03/2022 మధ్యన నమోదైనటువంటి అసంఘటిత రంగంలోని కార్మికులు ఎవరైనా ప్రమాద వశాత్తు చనిపోయిన / పూర్తి అంగవైకల్యం నకు గురియైన వారికి రూ.2,00,000/- పాక్షిక అంగవైకల్యము గురియైన వారికి రూ.1,00,000/- కేంద్ర ప్రభుత్వం ఎక్స్-గ్రేషియా చెల్లిస్తుంది అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అటువంటి వారు వారియొక్క వివరాలను ఇశ్రమ్ లో నమోదు చేసుకొనగలరు, నమోదు చేసుకోలేనివారు మీయొక్క వివరాలతో ఆధార్‌కార్డునెం, పూర్తి అడ్రస్, ఆధార్ కార్డు, చనిపోయినట్లు అయితే వారి డెత్ సర్టిఫికెట్, 5. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్, అంగవైకల్యము సంభవించినట్లు అయితే వారి మెడికల్ రిపోర్ట్, చనిపోయిన కార్మికుల యొక్క నామిని వివరాలు వారి ఆధార్ కు లింక్ అయిన బ్యాంకు అకౌంట్ వివరాలుతో మీదగ్గరలోని లేబర్ డిపార్ట్‌మెంట్ వారిని గాని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మచిలీపట్టణం వారిని గాని సంప్రదించి మీయొక్క పూర్తి వివరాలు అందజేయవలెను. లేబర్ డిపార్ట్మెంట్ / జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు మీయొక్క ఆప్లికేషన్ ను పూర్తిగా పరిశీలించి ఆన్లైన్ చేయించడం జరుగుతుంది అని ఒక ప్రకటన ద్వారా కలెక్టర్ పి. రాజాబాబు కృష్ణా వారు, ఉప కార్మిక కమీషనర్, విజయవాడ సి.హెచ్ ఆశారాణి తెలియజేశారు.

## అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణ పనులు పరిశీలన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను భావితరాలకు చాటి చెప్పడానికి బందర్ రోడ్, స్వరాజ్ మైదానంలో నిర్మాణం అవుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణ పనలను పరిశీలించి, త్వరగా పూర్తిచేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం అధికారులకు ఆదేశించారు. విజయవాడ నగరంలో నడిబొడ్డున 19 ఎకరాల విస్తరణలో అంబేద్కర్ స్మృతివనం అభివృద్ధి చేస్తున్న ఈ స్మృతి వనంలోని మ్యూజియంలో ప్రదర్శించే ఛాయాచిత్రాలు, కళాఖండాలు అంబేద్కర్ ఆయన చిన్నతనంలో చేసిన కృషిని, దేశంలో అత్యంత గౌరవమైన నాయకుడిలా మారడానికి తన మార్గంలో అడ్డంకులను ఎలా అధిగమించారో తెలియజేస్తాయి. అంబేద్కర్ జీవితంలో ముఖ్యమైన సంఘటనను ప్రదర్శించడానికి పార్కు వద్ద ఆధునిక ఏర్ కండిషన్ థియేటర్, మ్యూజియం, లైబ్రరీ పనులు జరుగుతున్న నేపద్యం లో, నగర్ పాలక కమిషనర్ పనులను వేగవంతం చెయ్యమని అన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలనకు స్వస్తి పలకాలి





**జగ్గయ్యపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ :** రాష్ట్ర టిడిపి, జనసేన నాయకత్వం ఆదేశాల మేరకు పట్టణంలో ఎస్.వి.వి.ఎస్ (కొత్త వెంకటేశ్వర స్వామి) వారి కళ్యాణ మండపంలో టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర అంగన్వాడి సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బాడీస మురళీకృష్ణ, జిల్లా సమన్వయకర్త ఈమని కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్, తాతయ్య మాట్లాడుతూ ఇరు పార్టీల కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి సమన్వయంతో నిర్వహించాలని కోరారు. నాలుగున్నర ఏళ్ల వైకాపా పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని విమర్శించారు. అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపినా కేసులు పెట్టి జైల్లకు పంపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఇరు పార్టీల కూటమీకి 175 అసెంబ్లీ స్థానాల్లో విజయం ఖాయమన్నారు. నియోజకవర్గంలో ఇరు పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తే విజయం తథ్యమన్నారు. ఇరు పార్టీల ప్రధాన నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని కోరారు.

పవన్ కళ్యాణ్ రాష్ట్రం బాగుండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటించారని ఆ విషయాన్ని అందరూ గుర్తుంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ల జాబితాపై అధికారులతో సమీక్ష సమావేశం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, గురువారం తమ చాంబర్లో పొలిటికల్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పొలిటికల్ పార్టీ ప్రతినిధులు ఓటర్ల జాబితాల విషయంలో తమ అభ్యర్థనలు కమిషనర్‌కి చెప్పగా. ఓటర్ల జాబితా పారదర్శకంగా జరగాలని ఎటువంటి తప్పులు ఉండకూడదని అధికారులకు ఆదేశాన్ని ఇచ్చారు. విజయవాడలో ఉన్న సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని కేంద్రాల ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు బి ఉమామహేశ్వరరావు (టీడీపీ), ఎం సాంబశివరావు(టీడీపీ), వై సుందర్ పాల్ (వైసీపీ), రామ కృష్ణ (బీజేపీ), సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, జెడ్ సి-2 మల్యాద్రి, తాసిల్దార్ సెంట్రల్ వెన్నెల శ్రీను, నార్త్ తాసిల్దార్ ఎం మాధురి, ఎస్ ఇ (ప్రాజెక్ట్స్) కే రామ్మోహన్రావు, ఏసిపి -2 ఎం జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవోను సవరించండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు జీవోకు సవరణలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యాన గురువారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం మంత్రివర్గంలో తీర్మానించి జిఒ జారీ చేయడం పట్ల ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు, రాష్ట్ర నాయకులు గోరంట్లప్పు, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ తదితరులు కమిషనర్‌ను ఆయన ఛాంబర్లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన జిఒలో పెట్టిన నిబంధనలు అసలు లక్ష్యానికి భిన్నంగా ఉన్నాయని, అందువల్ల వాటిని సవరించాలని నేతలు కోరారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఈ ప్రక్రియను తర్వగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుకు లేదా భార్య/భర్తకు ఇంటి స్థలం ఉన్నా, గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉన్నా ప్రస్తుతం ఇవ్వకూడదన్న నిబంధన ఎత్తివేయాలని కోరారు. గతంలో స్థలం పొందిన వారు ఆ పథకం నుండి వైదొలిగితే వారికీ ఇవ్వాలని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు గడవును 15 రోజులకు పరిమితం చేయాలని, వాటి స్క్రూటినీ తదితర అంశాలను వెంటనే పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థలం ఖరీదులో 60-40 రేషియోను సవరించి, నామమాత్రపు ధరకు కేటాయించాలని, ఆ స్థలంలో నిర్మాణం చేపట్టే వారికి తగిన రుణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇంటిస్థలం, గృహ నిర్మాణం కేటాయించినప్పుడు భూమి ధర నామమాత్రంగా ఉండేదని గుర్తుచేశారు. జర్నలిస్టు కాలనీల అభివద్ధికి రోడ్లు, మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 1/70 చట్టం కారణంగా గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర జర్నలిస్టులు స్థానికంగా ఇంటిస్థలం పొందే అవకాశం లేకుండా పోతుందని, వారికి సమీపంలోని మైదాన ప్రాంతంలో కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నగర నాయకులు వి.హెచ్.రాజు, వి.యు.ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు, జరిమానా







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ క్రాంతి రాణా టాటా వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో గురువారం 1వ, 2వ, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఏడవ, ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లలో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తులు కె.సురేష్ బాబు, వి. విజయ కుమార్ రెడ్డి ఈ క్రింది తెలిపి న విధంగా జైలు, జరిమానా విధించారు. ఒక వ్యక్తికి 30 రోజులు జైలు, రూ.10,000లు జరిమానా, ఒక వ్యక్తికి 22 రోజులు జైలు, రూ.10,000లు జరిమానా, ఒక వ్యక్తికి 19 రోజులు జైలు, రూ.10,000లు జరిమానా, ఒక వ్యక్తికి 17 రోజులు జైలు, రూ.10,000లు జరిమానా, ఇద్దరు వ్యక్తులకు 13 రోజులు జైలు, ఒక్కొక్కరికి రూ.10,000లు చొప్పున జరిమానా, ఒక వ్యక్తికి 10 రోజులు జైలు, రూ.10,000లు జరిమానా, ఒక వ్యక్తికి 03 రోజులు జైలు, రూ.10,000లు జరిమానా, మిగిలిన 12 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10,000లుజరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలియజేశారు.

# జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్తు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 28 వ డివిజన్ లక్ష్మీనగర్లోని 203 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ డివిజన్ ఇంఛార్జి కనపర్తి కొండాతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత నెహ్రూ బొమ్మ సెంటర్ దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పేద వర్గాలకు ఈ ప్రభుత్వం చేసిన మేలును తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ దోపిడీ పాలనకు, సీఎం జగన్ పారదర్శక పాలనకు వ్యత్యాసాన్ని వివరించారు. చంద్రబాబు హయాంలో ప్రజాధనమంతా తెలుగుదేశం పార్టీ నేతలు, జన్మభూమి కమిటీల జేబుల్లోకి వెళ్లిపోయాయని విమర్శించారు. కానీ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలనలో కుల, మత, వర్గ, పార్టీ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుండటం గర్వంగా ఉందన్నారు. 203 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో 1,513 మందికి 4 కోట్ల 88 లక్షల 6 వేల 881 రూపాయలు డిబిటీ ద్వారా లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే నాన్ డీబీటీ ద్వారా 631 మందికి 2 కోట్ల 22 లక్షల 91 వేల 771 రూపాయలు.. మొత్తంగా 2,144 మందికి రూ. 7.10 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, నాయకులు టి. మురళీకృష్ణంరాజు, కమ్మిలి రత్న, కగ్గా పాండు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## పోలూరి కుమార స్వామికి సీపీ అభినందనలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరుకు చెందిన చెస్ కోచ్ పోలూరి కుమారస్వామి ఫిడే వారు నిర్వహించిన అరేనా ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్స్ టైటిల్ గెలుచుకున్న సందర్భంగా గురువార నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటాని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా పోలూరి కుమారస్వామి 2020 సంవత్సరంలో జరిగిన జిల్లా టీం చెస్ ఛాంపియన్ లో ప్రధమ బహుమతి పొంది, ఏ.పి.స్టేట్ టీం చెస్ ఛాంపియన్ లో పాల్గొని ద్వితీయ టీంగా బహుమతిని గెలుపొంది నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొనడం జరిగినట్లు, అంతేకాకుండా 2021 & 2022 సంవత్సరాలలో తన వద్ద కోచింగ్ తీసుకున్న విద్యార్థులు అండర్-7 నేషనల్ చెస్ చాంపియన్షిప్ గెలుపొందిన్నట్లు తెలుసుకుని పోలూరి కుమారస్వామిని ప్రత్యేకంగా అభినందించి ఇంకా వృద్ధిలోకి రావాలని, శిక్షణ తీసుకోనుచున్న విద్యార్థులను నేషనల్స్, ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్ షిప్‌లలో పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటి పోలీస్ కమీషనర్ విశాల్ గున్ని పాల్గొని ఫిడే అరేనా ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్స్ టైటిల్ గెలుచుకున్న పోలూరి కుమారస్వామిని అభినందించారు.

## సైబర్ క్రైమ్, సోషల్ మీడియా నేరాలపై అవగాహన కార్యక్రమాలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కనకదుర్గా నగర్, కాళేశ్వర రావు మార్కెట్, వస్త్రాలత ఏరియాల లోని వివిధ ప్రదేశాలలో గల ఏరియాలో గల ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది గురువారం చేరువ వాహనం ద్వారా పైన తెలిపిన వాటితో పాటు చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఈడీ స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం (అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్) యొక్క ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతీయ కుమారి, నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఆ తర్వాత కేక్ కటింగ్ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, కార్మిక విభాగం రాష్ట్ర ఇంచర్జ్ మమత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ కార్మిక వివాహం తరపున ప్రజాక్షేత్రంలో ఎండకడతామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఇసుక పాలసీని తెచ్చి భవననిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసిందన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును నిధులు లేకుండా చేసి నిర్వీర్యం చేసే దిశగా వైసిపి ప్రభుత్వం అడుగులేస్తుంది అన్నారు. భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు లోని నిధులు మొత్తం జగనన్న బీమాకు డైవర్ట్ చేసుకొని, వెల్ఫేర్ రోడ్డు ద్వారా లేబర్ కార్డు పొందిన కార్మికులకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచి ఇప్పటివరకు కూడా క్లియర్గాని క్లైములు ఎన్నో ఉన్నాయని, వెల్ఫేర్ బోర్డులో డబ్బులు లేనప్పుడు క్లైములు ఎలా క్లియర్ అవుతాయని ఆయన ప్రశ్నించారు. తక్షణమే భవనిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు లోని పెండింగ్లో ఉన్న క్లైమ్ లన్ని యుద్ధ పదవి బతికిన క్లియర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున సక్సెస్ చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మహారథులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. గురునాథం , జనరల్ సెక్రటరీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియార్ నాయకులు, కార్మిక విభాగం నాయకులు జోసఫ్, షేక్ గౌస్, హబీబుల్లా, ఎల్లయ్య, ఖాదర్ బాషా, నసీమా, చాన్ బాషా పాల్గొన్నారు.

# ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ చేస్తున్న కృషి అభినందనీయం



### జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** సహజత్వాన్ని ప్రతిబింబించేందుకు.. అందమైన ఊహకు చక్కని రూపమిచ్చే కళారూపం చిత్రలేఖనాన్ని ప్రోత్సహించేందుకు, విద్యార్థుల్లో దాగున్న చిత్రలేఖ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, ఆర్ట్ మేట్, చిత్రం ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించే చిత్రకళా ప్రపూర్ణ నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశమందిరంలో కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్‌కుమార్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్రలేఖనం ఔన్నత్యం గురించి చాటిచెబుతూ ఆ కళపట్ల విద్యార్థుల్లో ఆసక్తి, అభిరుచిని పెంపొందించేందుకు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదికలు కృషిచేస్తున్నాయని.. ఎప్పటికప్పుడు పోటీలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈ పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సబ్ జూనియర్స్ (1–3 తరగతులు), జూనియర్స్ (4–6 తరగతులు), సీనియర్స్ (7–9 తరగతులు), సూపర్ సీనియర్స్ (ఇంటర్, డిగ్రీ) నాలుగు విభాగాల్లో ఈ నెల 19న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో చిత్రకళా ప్రపూర్ణ నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు జరగనున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త స్ఫూర్తి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 17వ తేదీలోగా 9347950085 (వాట్సాప్), forumforartistsvja@gmail.com ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. 40 మంది విద్యార్థుల కుంచె నుంచి జాలువారిన చిత్రాలతో ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటుచేయనున్నట్లు స్ఫూర్తి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డా. నడిపల్లి రవికుమార్, రజని చౌదరి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, కో కన్వీనర్ గిరిధర్ అరసవల్లి, కార్యక్రమ సమన్వయకర్త స్ఫూర్తి శ్రీనివాస్, చిత్రం ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ చిత్రం సుధీర్, మహిళా విభాగపు కన్వీనర్ సంధ్యారాణి అరసవల్లి, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న సీఎం జగన్

### సంపన్నుల కోసం పనిచేస్తున్న చంద్రబాబు

### సీఎం గెలుపు పేదల గెలుపు

### ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంపన్నుల కోసం పనిచేయగా, సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని వేకనూరులో ఏపీకి సీఎం జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ వేకనూరు సచివాలయం పరిధిలో రూ.45.21 కోట్ల మేర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. సంక్షేమ పథకాలు ద్వారా పేదలను సోమరిపోతులను చేస్తున్నారని విమర్శించిన చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే ఇంతకంటే ఎక్కువ పథకాలు అమలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 14 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే సంపద సృష్టిస్తానని చెప్పడం ఆయన మాయమాటలకు నిదర్శనమన్నారు. కాపులు పవన్ కళ్యాణ్ని సీఎంగా చూడాలని అనుకుంటుంటే ఆయనేమో చంద్రబాబుని సీఎం చేసేందుకు తహతహ లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పొత్తులను నమ్ముకుంటే జగన్ ప్రజలను నమ్ముకున్నారని చెప్పారు. జగన్ గెలుపు పేదల గెలుపని మరోసారి జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో జరిగిన పనుల వివరాలు తెలిపే బోర్డుని ఎమ్మెల్యే సింహాద్రి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ జెండాని ఎంపీపీ తుంగలు సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయ సేకరణ తీసుకున్నారు. ఎంపీపీ సుమతీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ అతావుల్లా, వైఎస్సార్సీపీ మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీరా బాషా, గ్రామ కన్వీనర్ తుంగల వేణు, పార్టీ నాయకులు గరికపాటి వెంకటేశ్వరరావు, గరికపాటి వెంకట కృష్ణారావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

# నవమ అన్న మహాసమారాధన ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత

### శివాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేసే వారికి ఆ భగవంతుడే వాస్తవాలు తెలియజేయాలి

### మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లేశ్వరస్వామి వారి దేవాలయంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి వారి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి దీక్షపరులకు 9వ ఏడాది నిర్వహిస్తున్న నవమ అన్న మహాసమారాధన (సద్ది)ను (16.11.2023 నుంచి 14.1.2024 వరకు) శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రారంభించారు. తొలుత ఆధునీకరణ పనులు చేపట్టిన శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వరస్వామి వారి దేవాలయ ముఖమండప శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అన్నపూర్ణ మందిరంలో భక్తులతో సమావేశంలో పాల్గొన్నారు. శాసనసభ్యులు కృష్ణప్ర సాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ ప్రజలంతా భగవంతుని కరుణ కటాక్షాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం గడచిన నాలుగున్నర ఏళ్లుగా పని చేశానని అన్నారు. శివాలయ ప్రాంగణంలో భగవంతుని సమక్షంలో మాట్లాడిన కృష్ణప్రసాదు 'నేను యదార్థవాదినని, లోపల ఒకటి బయట మరొకటి చెప్పే సంస్కృతి నాది కాదని స్పష్టం చేశారు. సత్యమేవ జయతే అన్నారు. ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందన్నారు. తనపై నిత్యం అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేసే వారికి ఆ భగవంతుడే వాస్తవాలు తెలియజేయాలని అన్నారు. తను నిజమో, ప్రతిపక్ష నేత చెప్పేది నిజమో కూడా తేల్చాలని భగవంతుని పైనే భారం వేశారు. భగవంతుని నమ్మి, దేవుని ఆశీస్సులతో తను ప్రజలకు విశేష సేవలను అందిస్తున్నట్లు' వెల్లడించారు. అనంతరం అన్న మహాసమారాధన నిమిత్తం భక్తకమిటీ సభ్యులకు రూ.2.50 లక్షల విలువైన చెక్కును అందజేశారు. భక్తకమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిగూడెంలో వైభవంగా పడిపూజ కార్యక్రమం

### హాజరైన మాజీమంత్రి దేవినేని ఉమా



**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** గ్రామంలో బుధవారం రాత్రి అయ్య ప్ప పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరిగింది. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెంలో అయ్యప్పపూడి పూజ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప నామ స్మరణతో మర్మోగింది. అయ్యప్ప మూలధారణ, అధ్యాత్మికం, ఆరోగ్యదాయకం, కోర్కెలు తీర్చే స్వామి మణికంఠుడు, అయ్యప్ప అని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 41 రోజుల పాట కఠోర నియమాలు పాటిస్తూ నిష్ఠగా పూజాది కార్యక్రమాలు అచరించే భక్తులకు పవిత్రమైన రోజలన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్పదీక్షపరులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో గుర్తించిన 4,006 మందికి కంటి ఆపరేషన్లు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన 4,006 మంది కి కంటి ఆపరేషన్లు అవసరమని ప్రాథమికంగా గుర్తించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ జి గీతాబాయి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన 4,006 మంది కి కంటి ఆపరేషన్లు అవసరమని ప్రాథమికంగా గుర్తించారని వీరందరికీ ఆపరేషన్ చేయుటకు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ వారి ఆదేశానుసారము డిసెంబర్ 31 లోగా అందరికీ శుక్లాల ఆపరేషన్ చేయాలని నిర్ణయించారన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులైన ఏరియా ఆసుపత్రి గుడివాడ, జనరల్ ఆసుపత్రి మచిలీపట్నం తో పాటుగా ఎన్జీవో సంస్థలైన రోటరీ ట్రస్ట్ ఆసుపత్రి ఉయ్యూరు, సిబిఎం ఆసుపత్రి ఉయ్యూరు, లైన్స్ ఆసుపత్రి గుడివాడ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆసుపత్రిలైన నాగమణి రెటీనా ఆసుపత్రి మచిలీపట్నం, త్రినేత్ర ఆసుపత్రి పోరంకి, ఆంధ్ర ఆసుపత్రి మచిలీపట్నం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి తాడిగడప వారి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి శుక్లాలు ఉన్నవారికి డిసెంబర్ 31వ తేదీ లోపు శస్త్ర చికిత్సలు నిర్వహించాలని, వారి వివరాలను కంటి వెలుగు వెబ్సైట్‌లో ఆన్లైన్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రోగ్రామ్ అధికారిని డాక్టర్ నాగజ్యోతి పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999